# ఇంటిదొంగలు

రామ్మూర్తి ఆఫీసు వెళ్ళగానే వాకిటి తలుపు గడియవేసి నేరుగా పెట్టె లుండే గదిలోకి వెళ్ళింది సీతమ్మ. ఓపిగ్గా పెట్టె ముందుకు లాక్కుని మూత తీసి లోపలుండే చీరలన్నీ దొంతర్లుగా పెట్టి అడుగునుండే పెద్ద కవరు బయటకు తీసింది. కవరులోంచి బయటికి కనుపడే నోట్లను చూస్తూ ఆమె కళ్లు ఆనందంతో మెరిసిపోయాయి. ఒక్కొక్క కాగితాన్నే పరిశీలనగా చూస్తూ లెక్క పెట్టింది సీతమ్మ. ఆఖరు నోటు ఇవతలకు తీసి సంతోషంగా నిట్టూర్పుతూ "ముప్ఫైఅయిదు" అంటూ గొణిగింది నెమ్మదిగా. మళ్ళీ వాటిని కవరులో పెట్టి జాగ్రత్తగా ఓ చీర మడతలో పెట్టి పెట్టెకు తాళం వేస్తూ ఆలోచనలో పడ్డది ఆమె. ఈ డబ్బుతో భర్తకు తెలీకుండా, తెలిసినా అసలు విషయం బయట పడకుండా ఏమి కొందామా, అని.

ఈమధ్య పది రోజుల క్రిందట సీతమ్మ, రామ్మూర్తి, బెజవాడలోని సీతమ్మ మేనత్త కూతురి పెండ్లికి వెళ్ళొచ్చారు. పెళ్ళిలో కాస్త ఏమరుపాటుగా వున్న వాళ్ల పెట్టెల మీద అడపాతడపా కాస్త తన హస్తవాసి చూపించింది సీతమ్మ. అసలాగుణం ఆమెకు చిన్నప్పట్నుంచీ వుంది. తండ్రి చనిపోయిన తర్వాత చిన్నాయన దగ్గర పెరిగింది. ఆ రోజుల్లోనే ఈవిద్యలో పూర్తి ప్రావీణ్యం సంపాదించింది. ఎంతవరకంటే చివరకు వాళ్ళమ్మ చీరల్లోకూడా జాకెట్లకని దొంగతనంగా బట్ట కత్తిరించేది. తండ్రి లేకపోవటంవల్లా, ఒక్కగానొక్క కూతురవటంవల్లా పైగా కొద్దో, గొప్పో, తనకూడా ఆ విద్యలో ప్రవేశం వుండటంవల్ల సీతమ్మ, తల్లి ఆమెనేమీ అనేదికాదు. అలా అలా ఆ దొంగతనం ఆమెకు అలవాటయి అదో లీలగా నేర్పు సంపాదించింది. అత్తారింటి కొచ్చిం తర్వాతకూడా సీతమ్మలో ఏమీ మార్పు రాలేదు సరిగదా, మగడల జేబుల్లో చిల్లరా, ఆడబిడ్డల పెట్టెల్లో సామానూ ఆక్షేపణ లేకుండా సవరించటం మొదలెట్టింది. కొద్ది రోజుల్లోనే అందువల్ల గుట్టుగా వుండే కాపురంలో చిన్న చిన్న తుఫాను లేపుతూ శాంతికి భంగం కలగటం ప్రారంభించగానే రామ్మూర్తి తెలివిగా తెనాలి ట్రాన్స్‌ఫరు చేయించుకుని వేరే కాపురం పెట్టాడు. వేరే కాపురమయితే పెట్టాడుగాని ఆమె చేత ఆదుర్గుణం మాన్పించలేక పోయినాడు శతవిధాల ప్రయత్నించి చివరకు విసిగి వేసారి ఎవరి కర్మ వాళ్ళదని వదిలేసి వూరుకున్నాడు రామ్మూర్తి. అప్పటికీ సాధ్యమైనంత వరకూ ఎక్కడికీ ఇంకో వూరికంటూ తీసికెళ్లటం మానేశాడు. ఇక పోతే బెజవాడకు తప్పనిసరి అయింది. ఒక్కగానొక్క మరదలుంటే పెండ్లికి పిల్చుకురాలేదని భార్య తిట్టు బంధువులంతా ఆడిపోసుకుంటారనే ఆత్మాభిమానంతో తీసికెళ్లాడు. తీసికెళ్లాడే గాని పరువు ఎక్కడ పోతుందోనని లోలోపల అతను పడ్డ బాధ ఆ భగవంతునికే తెలియాలి. ఊరికొచ్చిన తర్వాత భార్య పెట్టె సోదా చేద్దామని అనుకొనికూడా, ఆమె నోటికి జడిసీ, ఇరుగుపొరుగులో తలవంపులుగా వుంటుందనీ సర్దుకుని వూరుకున్నాడు రామ్మూర్తి. ఇన్నాళ్లకు ఈ రోజుకు వీలు చిక్కింది సీతమ్మకు డబ్బు లెక్క పెట్టుకోటానికి.

## పవని నిర్మలప్రభావతి

ఆలోచనలో మునిగి కాస్సేపు అలా నడుం వాలుదామని చాప వేసుకుని పడుకుందో లేదో వీధి వాకిటి తలుపు ధన్‌ధనా శబ్దమయింది "ఇంత ఎండలో ఏ దచ్చినాళ్లు వచ్చారా?" అని గొణుక్కుంటూ లేచి వెళ్లి తలుపు తీసింది. ఎదురుగా భర్తను చూచి ఆశ్చర్యపోయింది సీతమ్మ రామ్మూర్తి లోపలికి వస్తూ 'వేణు సాయంత్రం నాలుగు గంటల బండికి వస్తున్నాడట ... నేనాఫీసుకు శెలవు పెట్టి వచ్చాను" అన్నాడు అతని ముఖంలో తమ్ముడొస్తాడనే సంతోషం ప్రతిబింబిస్తోంది.

"వేణు ఒక్కడేనా?...మీ కెలా తెలిసింది?" సీతమ్మ నెమ్మదిగా అడిగింది.

"కాదు రాధ కూడా. ఇదుగో టెలిగ్రాము," రామ్మూర్తి టెలిగ్రాం కాగితం చూపిస్తూ అన్నాడు.

"అలాగా," ముభావంగా ఇంట్లోకి దారి తీసింది సీతమ్మ.

"వంట పెందలాడే కానియ్. నేనలా బజారో పనిచూచుకుని రైల్వే స్టేషనుకు వెళ్ళి వాళ్లను తీసుకువస్తా" రామ్మూర్తి పైపంచె దులుపుకుంటూ మళ్ళీ వీధిలోకి వెళ్ళాడు.

సాయంత్రం ఐదు గంటలకు ఇంటి కొచ్చారు వేణు, రాధ, రామ్మూర్తి. సామాను లోపల పెడుతున్నాడు రామ్మూర్తి అప్యాయంగా కాళ్లకు నీళ్ళు తెచ్చి ఇచ్చింది సీతమ్మ. కుశలప్రశ్నలయాక తీరిగ్గా వాకిట్లో కుర్చీలో కూర్చుని ముచ్చటాడుకుంటున్నారు అన్నదమ్ములు. పెరట్లో తులసికోట అరుగుమీద కబుర్లలోకి దిగారు తోడికోడళ్లు.

"నీ పెళ్లి తర్వాత మళ్ళీ మనం కలుసుకోనే లేదమ్మాయ్" అంది సీతమ్మ పక్కనే వున్న రాధ చిన్నగా నవ్వుతూ "ఏదక్కయ్యా! ఆయనకు తీరికేదీ? ఇప్పుడయినా ఎటూ ట్రాన్స్‌ఫరయింది కాబట్టి, మళ్ళీ ఎప్పుడు చూస్తామో, ఏమిటోనని ఇలా బయల్దేరాంగాని లేకపోతే, ఎప్పుడో, ఏమిటో" అంది.

"ఈ మధ్య సొమ్ము లేవైనా చేయించుకున్నావేమిటి?" అంది సీతమ్మ రాధ చేతుల కున్న బంగారు గాజుల వైపు పరీక్షగా చూస్తూ.

"అ! ఈ గాజులు మాత్రం చేయించుకున్నానక్కయ్యా! అదీనూ మామయ్య ఇచ్చిన భూమ్మీద ఏదో ఓ వందరూపాయలు మకా వస్తే, ఊరికుంటే వృథాగా ఖర్చవుతుందని గాజులు చేయించుకున్నా"

"అవున్లే ఏదో ఒక వస్తువు ఏర్పడితేనే మంచిది వృథాగా పోయేదానికంటే" సీతమ్మ మెదడులో మళ్ళీ తన ముప్ఫైఅయిదు రూపాయలూ తళుక్కున మెరిశాయి ఒక్కసారిగా.

"భాతిగా మమ్మల్ని మరచిపోయారు తోడికోడళ్లిద్దరూ...మాకేమైనా భోజనాలు పెట్టారా?" నవ్వుతూ రామ్మూర్తి లోపలి కొస్తూ అన్నమాటలు విని అక్కణ్ణుంచి లేచారు తోడికోడళ్లు.

* * *

మూడు రోజుల తర్వాత ఆ రోజు సాయంత్రం తెలవారు ఝామున రైలుకు తప్పకుండా వెళ్ళిపోవాలని అన్నయ్యతో చెప్పేశాడు వేణు. హైస్కూలు టీచరు వుద్యోగంలోని కష్టసుఖాలు అనుభవించక పోయినా తెలుసుకో గలిగిన రామ్మూర్తి అడ్డం చెప్పలేక పోయాడు ఘట్టిగా. రాధ

# ★ ఇంటిదొంగలు ★

ఈమాట సీతమ్మతో అనంగానే లోలోపల పగం ఖర్చు తగ్గిందని సంతోషించినా పైకి "అయినా ఇదేం, రావటం, ఇదేం పోవటం అమ్మాయ్ పట్టుమని పదిరోజులేనా వుండక" అంది ఆప్యాయంగా.

"ఈ సారి వస్తే వుంటాంలే అక్కయ్యా నీతృప్తిదీరా" నవ్వుతూ అంది రాధ.

సాయంత్రం వేణు, రాధ, రామ్మూర్తి, సీతమ్మ బజారుకని బయల్దేరారు రాధ తన మామయ్య ఇచ్చిన డబ్బుతో ఓ చీర కొంటానంది.

"మీమామయ్య దగ్గర అంత డబ్బు ఎందుకు తీసుకున్నావ్" అంటూ గొణిగాడు వేణు

రాధ ఏమీ పలకలేదు.

అన్ని షాపులూ తిరిగి చివరకు నలభై రూపాయలకు ఓ పట్టుచీర కొన్నది రాధ. రాధకు పెట్టి పంపించడానికి రామ్మూర్తి సీతమ్మ ఓ ఇరవై రూపాయలకు ఇంకో చీర కొన్నారు నలుగురూ చీకటిపడి ఇలు చేరారు. రాత్రంతా అన్నదమ్ములు ఒకరి కష్టసుఖాలు ఒకరి చెప్పుకుంటూ పొద్దు పుచ్చారు మిద్దెమీద ఆరుబైట:

"వదినే అనుకుంటే, వదినను మించిన మనిషి రాధ" అన్నాడు వేణు మెల్లిగా.

"ఆ!" అంటూ కాస్సేపు కొయ్యబారి పోయాడు రామ్మూర్తి.

"సాయంత్రం ఆ చీరె డబ్బు వాళ్ళ మామయ్యిచ్చిందని నాకు నమ్మకంలేదు, అన్నయ్యా! ఏంచెప్పుకోను సిగ్గుచేటు," బరువుగా నిట్టూర్పుతూ అన్నాడు వేణు.

ఆశ్చర్యపోతూ రామ్మూర్తి అతని వైపు చూచాడు. అరమరికలులేని అన్నదమ్ములు అలా ఒకరివైపు ఒకరు ఓ క్షణంసేపు చూచుకున్నారు.

"ఇంతకూ మన ఖర్మరా! వేణూ! మనం పూర్వజన్మలో చేసినపాపానికి ప్రతిఫలంగా ఈ ఇంటి దొంగల్ని మనపాలిట బడేసి మనల్ని చంపుతున్నాడు భగవంతుడు." ఓదార్పుగా అంటూ వేణు వైపు చూచాడు రామ్మూర్తి.

ఏదో ఆలోచిస్తూ తలవంచుకున్నాడు వేణు భారంగా.

ఇంట్లో పిచ్చాపాటి మాటాడుకుంటూ నిద్రలో పడ్డారు ఇంటి కోడళ్ళిద్దరూ.

తెలవారు ఝామున బండి ఎక్కుతూ "వెళ్లొస్తా మక్కయ్యా" అంది రాధ.

"వెళ్లొస్తానమ్మా వదినా" అన్నాడు వేణు.

సాగనంపటానికి రామ్మూర్తి బయల్దేరాడు.

"ఏం రావటమో, ఏం వెళ్ళటమో! ఇదిగో అని నాలుగు రోజులైనా వుండలే" అంది సీతమ్మ గడప నానుకుని నిల్చుని.

ఇప్పటికే ఎంతకువర మయిందోనని మనస్సులో అంచనా వేసుకుంటున్న వేణు వెనక్కు తిరిగి "ఈసారి మళ్లీ తీరిక చూచుకు వస్తాలే వదినా" అన్నాడు.

బండి సాగింది. హఠాత్తుగా కోటు జేబులో చెయ్యి పెట్టుకొన్న వేణు "అరె" అంటూ ఆశ్చర్యపోయాడు జేబులోని అయిదు రూపాయల నోటు మాయమయింది. ఎవరిపనో మరి...బండిలో ముందు కూర్చొని వున్న రామ్మూర్తి వెనక్కు తిరిగి.

"ఏమిటి" అన్నాడు.

అన్నయ్యకు వినపడిందే అని నాలిక కర్చుకున్నాడు వేణు

"ఏమీలేదు, టైం అయిపోతున్నదని" అన్నాడు ధోరణి మార్చుతూ.

"ఫర్వాలేదులేరా! ఇంకా పదిహేను నిముషాలుంది. అదో సేమను కూడా వచ్చేసింది" రామ్మూర్తి తాపీగా అన్నాడు. ★


## తెల్లవెంట్రుక లుండవు

(GOVT REGD)

రంగులనుచూచి మోసపోవద్దు. ఆది తాత్కాలికము మా సువాసన "మన్ మోహిని హేర్ అయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల నాపీయదు "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 5 0 0, 3 సీసాలు రు. 12-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 6-0-0. 3 సీసాలు రు. 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/- లు. పని చేయలేదని ఋజువువచ్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి హామీ.

GENERAL LABORATORIES,
(P. W) P. O. Rajdhanwar (H. Bhag.).



ఓం తత్ సత్



కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

## "మేల్మాయిల్ మందు"

ప్రపంచములో • ప్రఖ్యాతిగాంచిన మేహ, కుష్టురోగ నివారిణి భయంకరమైన మేహవ్యాధివల్ల కష్టపడు వారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ నూనె, లేహ్యము

నల్లమేహ, ఎఱ్ఱమేహ, పొడలు, మేహరణములు, తిమ్మర్లు, మతిమాంద్యము, కుష్ఠములు, పిత్తకారికము, సూతక వ్యాధులు, వాతము, గుల్మము, తెలుపు, ఉష్ణం, గ్రంధి కాళ్లచేతులు మంటలు, రక్తబలహీనం, గజ్జి, దురద, వీర్యనష్టం, మూలవ్యాధి, మలబద్ధకము మొదలైన అన్ని విధముల దుర్ధీరు వ్యాధులను అతి సులభముగా పోగొట్టును.

40 రోజులు (1 మండలము) నూనె. లేహ్యము 6-0-0 తపాల్ ఖర్చు వేఱు వివరములకు కేట్లాగులో చూడవచ్చును.

K. T. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు, 5/22. మేల్మాయిల్ పోస్టు (N. A. Dt.)